www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -197 మంగళవారం 3 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

మోజంజాహీ మార్కెట్ బహిరంగ సభలో అమిత్ షా



తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ

'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య

ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ

ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా

తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

హైదరాబాద్, నవంబరు 2(ప్రజావినికిడి):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక మిగతా 2లో...




ముగ్గురు సభ్యులతో టీటీడీ ప్రత్యేక కమిటీ

ముగిసిన పాలక మండలి గడువు

ప్రత్యేక అధికారులతో స్పెషల్ కమిటీ

సభ్యులుగా ఐఏఎస్‌లు వినయ్‌చంద్, కన్నబాబు



అమరావతి,నవంబరు 2(ప్రజావినికిడి):
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలనా వ్యవహారాల నిర్వహణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక అధికారుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. బి.ఆర్. నాయుడు చైర్మన్‌గా ఉన్న ప్రస్తుత పాలక మండలి పదవీకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకుంది.టీటీడీకి ప్రత్యేక అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా టీటీడీ ఈవోగా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి మిగతా 2లో...



హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..

ఫేజ్-2కు రూ.150 కోట్లు

పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం


శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం ప్రతిపాదన

ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు..

మెట్రో రెండో దశకు ఊతం

హైదరాబాద్ నవంబరు 2(ప్రజావినికిడి):
హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూమిగతా 2లో...

తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవు


2లో.

అమిత్ షా చౌకబారు ప్రసంగాలు వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

రాష్ట్ర విభజన హామీలపై సమాధానం చెప్పాలి

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఎంపీ సీటు కూడా రాదు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

29న భారీ బహిరంగ సభ

కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు

మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర

రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం


2లో.

క్లీన్ సిటీగా హైదరాబాద్

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలి

చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు

అవసరానికి తగ్గట్లు గ్రీన్ ట్యాంకర్లు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, నవంబరు 2(ప్రజావినికిడి):
హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్‌గా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.మిగతా 2లో...



60 రోజుల్లో ఫ్రీహోల్డ్!

రైతుల దరఖాస్తుకు 2 నెలల్లో పరిష్కారం

దరఖాస్తు చేసిన రోజే తహసీల్దార్‌కు చేరాలి

30 రోజుల్లో అన్ని అధికారిక ప్రక్రియల పూర్తి

ఆర్‌డీవోలకు గడువు.. రెవెన్యూ శాఖ జీవో

అమరావతి,నవంబరు 2(ప్రజావినికిడి):
భూముల ఫ్రీహోల్డ్ దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైతులు ఇచ్చే దరఖాస్తులను ఆర్‌డీవోలు 60 రోజుల్లోగా పరిష్కరించాల్సిందేనని గడువు నిర్దేశించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిమిగతా 2లో...

మురసు పై అప్రమత్తం

దక్షిణ కోస్తా తీరంలో హై అలెర్ట్

'అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే..

అయినా అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

45 వేల మంది సిబ్బందిని అప్రమత్తం చేసిన సీఎం

బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీ వరద ప్రవాహం అంచనా

ప్రాణ నష్టం నివారించడమే లక్ష్యమని అధికారులకు ఆదేశం



'అమరావతి,నవంబరు 2(ప్రజావినికిడి):
అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే అయినా, అధికార యంత్రాంగం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. 'మురసు' తుపాను సన్నద్ధతపై అమరావతిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంమిగతా 2లో...

నన్ను తీసుకెళ్లు అమ్మా.. భయమేస్తోంది!

కరీంనగర్ సంరక్షణ కేంద్రం వద్దకొచ్చిన పెంపుడు తల్లినిచూసి ఏడ్చిన మూడేళ్ల బాబు..

దంపతులూ కన్నీరుమున్నీరు

బిడ్డను దత్తత తల్లిదండ్రులకు అప్పగించాలన్న కోర్టు.. అయినా తాత్సారం

బాబును నేడు అప్పగిస్తామన్న జగిత్యాల కలెక్టర్


2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి





మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది.

ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి, రామ్ చరణ్ భేటీ

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరపున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..

మొదటిపేజీ తరువాయి

పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.

నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి. రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు. మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

హైదరాబాద్ నవంబరు 2(ప్రజావినికిడి):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

మురసు పై అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

(ఆర్టీజీ) నుంచి ఆయన సోమవారం మరోసారి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్సులో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన దాదాపు 45 వేల మంది క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.'మురసు' తుపాను ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సీఎం తెలిపారు. ముఖ్యంగా పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రేపు రాత్రి 12 గంటల వరకు కోస్తాంధ్రపై తుపాను ప్రభావం ఉంటుందని, రాష్ట్రంలోని 848 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో దీని ప్రభావం కనిపించవచ్చని అంచనా వేశారు. ప్రతి గంటకూ రియల్ టైమ్ లో తుపాను హెచ్చరికలను ప్రజలకు జారీ చేయాలని సూచించారు.తుపాను కారణంగా నాగార్జునసాగర్, పులిచింతల, బుడమేరు క్యాచ్‌మెంట్ ఏరియాలకు వరద ప్రవాహాలు వస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా బుడమేరుకు మంగళవారం నాటికి 30 వేల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని, దీనిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖను ఆదేశించారు. అదేవిధంగా, నవంబర్ 4వ తేదీ నాటికి కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజీకి 2.75 లక్షల క్యూసెక్కుల మేర వరద రావొచ్చని, ఆ తర్వాత తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. గుండ్లకమ్మకు కూడా వరద ప్రవాహం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలే అవకాశం ఉన్నందున, పునరుద్ధరణ పనుల కోసం 5 వేల మంది సిబ్బందిని సిద్ధం చేశామని సీఎం తెలిపారు. గుంటూరు, నెల్లూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు అంతరాయం కలగవచ్చని, సరఫరాలో సమస్య తలెత్తిన వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 14,760 చిన్న నీటిపారుదల చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆక్వా, హార్టీకల్చర్ రంగాలపై ప్రభావం ఉంటుందని అప్రమత్తం చేశారు.గతంలో అర్నబ్ తుపాను సమయంలో ముందస్తు జాగ్రత్తలతో నష్టాన్ని చాలావరకు తగ్గించగలిగామని గుర్తుచేశారు. ఈసారి కూడా ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గిస్తే ప్రజల్లో ప్రభుత్వ పట్ల భరోసా పెరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, తుపాను షెల్టర్లకు తరలించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చిన్నపాటి నిర్లక్ష్యం కూడా చూపరాదని, తుపాను తీరం దాటేంత వరకు పూర్తి సన్నద్ధంగా ఉండాలని గట్టిగా ఆదేశించారు.

60 రోజుల్లో ఫ్రీహోల్డ్!

మొదటిపేజీ తరువాయి

జి. సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు (జీవో 659) జారీచేశారు. అసైన్డ్ భూములు, చుక్కల భూమి, ఇనామ్, షరతు గల పట్టా భూములు చట్టబద్ధంగా ఫ్రీహోల్డ్ పరిధిలోకి వచ్చాయని, వాటిని కన్వర్షన్ చేయాలని కోరుతూ రైతులు ఇచ్చే దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం భూముల ఫ్రీహోల్డ్‌కు అనుమతిస్తూ.. డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఆర్‌డీవోలకు దరఖాస్తుల పరిష్కార బాధ్యతను అప్పగిస్తూ సెప్టెంబరు 15న జీవో 588ని జారీచేసిన విషయం తెలిసిందే.

ఇప్పుడు ఈ జీవో అమలుకు సంబంధించి మూడు అంశాల్లో మరింత స్పష్టత ఇస్తూ.. దరఖాస్తుల పరిష్కారానికి గడువును నిర్దేశించింది. ఫ్రీహోల్డ్ దరఖాస్తులు ఆర్‌డీవో, సబ్ కలెక్టర్‌ల లాగిన్‌కు వచ్చిన 60 రోజుల్లోగానే పరిష్కరించాల్సిందేనని ప్రభుత్వం తాజాగా స్పష్టం చేసింది. అసైన్డ్ భూములకు సంబంధించి వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో రైతు పేరు లేదని, రీసర్వే తర్వాత రికార్డుల్లో నుంచి పేరు తీసేసిన నేపథ్యంలో వెబ్‌ల్యాండ్‌లో తిరిగి చేర్చాలంటూ తహసీల్దార్‌కు దరఖాస్తులు వస్తే, వాటిని 30 రోజుల్లోనే పరిష్కరించాలని గడువు విధించింది. ఫ్రీహోల్డ్ కోరుతూ ఆన్‌లైన్‌లో పిటిషన్ ఇస్తే, అదే రోజు తహసీల్దార్‌కు చేరాలని దిశానిర్దేశం చేసింది. అలా దరఖాస్తు వచ్చిన నాటి నుంచి 30 రోజుల్లోగా అన్ని రకాల అధికారిక ప్రక్రియలను పూర్తిచేసి ఆర్‌డీవోకు పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆ తర్వాత 30 రోజుల్లో ఆ దరఖాస్తును ఆర్‌డీవో పరిష్కరించాలని పేర్కొంది. ఇలా దరఖాస్తు సమర్పించిన 60 రోజుల్లోగా ఎట్టిపరిస్థితుల్లోనూ ఫ్రీహోల్డ్ చేయాలని స్పష్టత ఇచ్చింది. కాగా, ఒకసారి ఫ్రీహోల్డ్‌కు అర్హత ఉన్న భూములను నిషేధ జాబితా 22(ఏ) నుంచి తొలగించిన తర్వాత.. వెబ్‌ల్యాండ్‌లోనూ రికార్డులు మార్చాలని పేర్కొంది. వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఆ భూముల వద్ద ఫ్రీహోల్డ్ అనే రిమార్క్ నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.ఫ్రీహోల్డ్ అయిన భూములపై రిజిస్ట్రేషన్‌లకు అనుమతి ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌లో మార్పులు చేసుకోవాలని రిజిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది. ఒక్కసారి భూములు ఫ్రీహోల్డ్ అయిన తర్వాత రిజిస్ట్రేషన్, ఇతర అవసరాల కోసం తదుపరిగా ఎలాంటి ధ్రువపత్రాలు అవసరం లేదని, వెబ్‌ల్యాండ్‌లో ఉండే ఫ్రీహోల్డ్ స్టేటస్ సరిపోతుందని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

క్లీన్ సిటీగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తోపాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తే తాగునీటి ఆదా చేయొచ్చని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీతో పాటు, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సూచించారు. ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవు

హైదరాబాద్ నవంబరు 2(ప్రజావినికిడి):తెలంగాణలో బీజేపీ రాజకీయాలు సాగవని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రసంగాలు వినేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడే ముందు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అమిత్ షా నిర్వహించిన సభతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, అభివృద్ధి, ఉద్యోగాలు, రైతుల సంక్షేమంపై కేంద్రం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా, పన్నుల వాటా, కేంద్ర గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న మహేశ్ కుమార్ గౌడ్.. ఓటర్ల జాబితాలో అవకతవకలు, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు వంటి అంశాలపై తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు.మతం, భావోద్వేగాల పేరుతో రాజకీయాలు చేయడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే తెలంగాణ గుర్తుకు రావడం, ఆ తర్వాత రాష్ట్ర సమస్యలను పట్టించుకోకపోవడం బీజేపీకి అలవాటుగా మారిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.

ముగ్గురు సభ్యులతో టీటీడీ ప్రత్యేక కమిటీ

మొదటిపేజీ తరువాయి

ముద్దాడ రవిచంద్రను, సభ్యులుగా ఆర్థిక శాఖ కార్యదర్శి వి. వినయ్‌చంద్, రెవెన్యూ (ఎండోమెంట్స్) కార్యదర్శి కె. కన్నబాబులను నియమించింది.ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం, 1987లోని సెక్షన్ 137 ప్రకారం ఈ ప్రత్యేక అధికారుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్త పాలక మండలి ఏర్పాటయ్యే వరకు టీటీడీ పాలనా వ్యవహారాలను ఈ కమిటీ పర్యవేక్షించనుంది.ప్రస్తుత పాలక మండలి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, కొత్త పాలక మండలి నియామకం జరిగే వరకు పరిపాలనలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం ఈ తాత్కాలిక ఏర్పాటును చేపట్టింది

నన్ను తీసుకెళ్లు అమ్మా.. భయమేస్తోంది!

జగిత్యాల, నవంబరు 2(ప్రజావినికిడి):

నెల వయసున్నప్పుడు ఆ బిడ్డను వారు దత్తత తీసుకున్నారు.. మూడేళ్లు గడిచాయి! దత్తత ఇచ్చిన తల్లిదండ్రులు బాగానే ఉన్నారు.. దత్తత తీసుకున్న బిడ్డను అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఆ దంపతులు, అభంశుభం తెలియని ఆ బిడ్డ నెలన్నరగా పరస్పరం ఏర్పడిన ఎడబాటు కారణంగా గుండెకోతను అనుభవిస్తున్నారు. దత్తత తీసుకున్న తల్లిదండ్రుల చెంతకే బిడ్డను చేర్చాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినా అధికారులు తాత్సారం చేస్తున్నారు. చిన్నారిని తనివితీరా చూసుకునేందుకు సంరక్షణ కేంద్రానికి ఆ తల్లి వెళితే.. 'నన్ను తీసుకెళ్లు అమ్మా.. ఇక్కడ భయంవేస్తోంది' అంటూ ఆ బిడ్డడు గుక్కపెట్టి ఏడ్డాడు. అప్పటికే బాధతో బరువెక్కిన గుండెలతో ఉన్న ఆ దంపతులూ కన్నీరు అపుకోలేక భోరుమన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబి గద్దె ప్రాంతానికి చెందిన కాసారపు సరిత-శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు పిల్లలు కలగకపోవడంతో మూడేళ్ల క్రితం కోరుట్లకు చెందిన ఓ దంపతుల నుంచి నెల రోజుల వయసున్న శిశువును దత్తత తీసుకున్నారు. మూడేళ్ల తర్వాత శ్రీనివాస్‌గౌడ్ బంధువులు ఆస్తి తగాదా విషయమ్మీద అతడితో గొడవపడి గత ఆగస్టులో బాలుడి దత్తతపై అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా శిశు సంరక్షణ అధికారులు జోక్యం చేసుకొని ఆ బాలుడిని దత్తత తీసుకున్న తల్లిదండ్రుల నుంచి సెప్టెంబరు 16న స్వాధీనం చేసుకొని కరీంనగర్ శిశుగృహకు తరలించారు. దత్తత తీసుకున్న దంపతులు తమకు న్యాయం



చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. బిడ్డను పెంపుడు తల్లిదండ్రులకు అప్పగించాలంటూ అక్టోబరు 16న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే శిశు గృహ అధికారులు చిన్నారిని తమకు అప్పగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని దత్తత తీసుకున్న తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. బిడ్డను చూసేందుకు తాము కరీంనగర్ వెళ్లామని.. బిడ్డ ఆరోగ్యం క్షీణిస్తోందని, వెంటనే తమకు అప్పగించాలని కోరారు. హైకోర్టు ఉత్తర్వులకు సంబంధించి చట్టపరమైన నిబంధనలను సమన్వయం చేసుకుంటూనే చిన్నారి భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బిడ్డను త్వరగా అప్పగించేలా చూడాలని వేడుకున్నారు.

బాలుడిని అప్పగిస్తాం: కలెక్టర్ సత్యప్రసాద్

సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ కావడంతో కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించారు. బాలుడిని పెంచుకుంటున్న తల్లిదండ్రులు హైకోర్టు ఆశ్రయించగా హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు బాబును దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సీడబ్ల్యూసీ అనుమతి, ఇతర పరిపాలన పరమైన ప్రక్రియల కారణంగా బాలుడిని అప్పగించడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి మంగళవారం ఉదయం లోగా దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు బాలుడిని అప్పగిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 3 నవంబర్ 2026

ఆర్‌జీకే సమస్యలపై సంక్షేమ సంఘం సమరశంఖం

సీఎంసీ కార్యాలయం ఎదుట నిరసన డీసీకి వినతిపత్రం

17 ఏళ్లుగా తీరని సమస్యలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి)

రాజీవ్ గృహకల్ప (ఆర్‌జీకే) సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై కాలనీ సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది.మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్‌తో సోమవారం చింతల్ సీఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట కాలనీవాసులతో కలిసి నిరసన చేపట్టింది.డ్రైనేజీ,సీసీ రోడ్లు, మహిళా భవనం, సంక్షేమ సంఘం కార్యాలయం, పార్కుల అభివృద్ధి, విద్యుత్,వీధి దీపాలు,పోలింగ్ బూత్ ఏర్పాటు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. అనంతరం ప్రజావాణిలో డీసీ లక్ష్మీ ప్రసన్నకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ధర్మారం అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి మాట్లాడుతూ, సుమారు 17 ఏళ్ల క్రితం ఏర్పాటైన ఆర్‌జీకేలో పదివేల మందికి పైగా నివసిస్తున్నా, జనాభాకు అనుగుణంగా అభివృద్ధి మాత్రం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రత్యేక నిధులు కేటాయించి కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపై డీసీ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నర్సింహా రెడ్డి, జగదీశ్, బాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, సంక్షేమ సంఘం నాయకులు, మహిళా సంఘం సభ్యులు,స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమనేత. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గూడ ఐలయ్య గౌడ్ కు ఘన సన్మానం

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ప్రజాకవి సుద్దాల జానకమ్మ హనుమంతు చరిత్రను ప్రభుత్వము పాఠ్యపుస్తకాలో చేర్చాలని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):

ప్రజాకవి సుద్దాల జానకమ్మ హనుమంతు జాతీయ 20 26 అవార్డు అందుకున్న వామపక్ష ఉద్యమ నేత కార్మిక నాయకుడు గూడ ఐలయ్య గౌడ్ కి జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని కార్మికులు ఐ ఎన్ టి యు సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు కృష్ణ గౌడ్ హెచ్ఎంటి కార్మిక సంఘం నాయకులు అధ్యక్షతన సూరారం ఐ ఎన్ టి యు సి కార్యాలయం లో ఘనంగా సన్మానం జరిగినది.ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కార్మిక ఉద్యమ నేత గత 40 సంవత్సరాలుగా నిరంతరం కార్మికుల పేదల పక్షాన నిటారుగా నిలబడి పోరాడిన కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ ని గుర్తించినందుకు సుద్దాల ఫౌండేషన్ చైర్మన్ సినీ గేయ రచయిత రాష్ట్రపతి అవార్డు అశోకు తేజకు కార్మికుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఉద్యమకారులను గుర్తించిన సుద్దాల ఫౌండేషన్ చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు.ప్రజా ఉద్యమ నేత కార్మిక నాయకుడు ప్రజా నాయకుడు సమ సమాజ స్థాపన పోరాటంలో మార్పు కోసమే నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిటారుగా నిలబడి కార్మికుల పక్షాన నిలబడి పోరాడి జైలు జీవితం గడిపిన గూడ ఐలయ్య గౌడు గొప్ప వ్యక్తికి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తన కలాన్ని గలాన్ని తూటాలుగా మార్చి ప్రజా చైతన్యం కల్పించిన సుద్దాల హనుమంతు అవార్డుతో ఐలయ్య గౌడు కు బాధ్యత పెరిగిందని వారి స్ఫూర్తితో కార్మిక వర్గానికి సేవ చేయాలని అన్నారు నాటి తెలంగాణలో నైజాం ప్రభుత్వంలో ప్రజా పాలన రావాలని కలలుగన్న ప్రజా కవి సుద్దాల హనుమంతు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రజా పాలనలో కవులను కళాకారులను తెలంగాణ సంస్కృతిని ప్రపంచాన్ని చాటి చెప్పడానికి ప్రోత్సహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి డాక్టర్ బుధాల అమర్ బాబు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ గ్రేటర్ హైదరాబాద్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బాబురావు రాష్ట్ర మీసేవ అధ్యక్షులు జాన్సర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వివిధ కంపెనీల నుండి వచ్చిన ఐ ఎన్ టి యు సి మహిళా నాయకులు అచ్చమ్మ సీతమ్మ రమ్య వాణి సువర్ణ వరలక్ష్మి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

బాలయ్య నగర్ బస్తి వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన త్యాగం మరువలేనిది.

బాలయ్య నగర్ ను మరింత అభివృద్ధి చేస్తా.. బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజా బంధువులకు "బాలయ్య నగర్" బస్తీ వాసుల ఘన స్వాగతం





కుత్బుల్లాపూర్: (ప్రజావినికిడి):

మౌలిక వసతుల కల్పననే లక్ష్యంగా 125- గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ లో దాదాపు 47.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరుపేదలు అధికంగా నివసించే బాలయ్య నగర్ బస్తీ నిలబెట్టేందుకు బస్తీ వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన త్యాగం మరువలేనిదని, బాలయ్య నగర్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత పన్నండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు,వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము, బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ గాట్లను నిర్మించేందుకు మరింత కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.నాగేష్ ఉపాధ్యక్షులు సిఎస్ఐ,ప్రధాన కార్యదర్శి ఈ.పార్వతి శ్యాంసుందర్, గంగయ్య,పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి,నవాబ్ భాయ్,ఇబ్రహీం ఖాన్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నియో స్టార్ హాస్పిటల్ అభివృద్ధి చెందాలి

-బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): 125-గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయం సమీపంలో డాక్టర్ డి.శ్వేతా, ఎంబీబీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియో స్టార్ హాస్పిటల్ ను బిఆర్ఎస్ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలు అధికంగా నివసించే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇలాంటి హాస్పిటల్ సేవలు ఏర్పాటుచేయడం అభినందనీయమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నియో స్టార్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టేసిన కాంగ్రెస్ సర్కార్

మాజీ మంత్రి హరీష్ రావు

అల్వాల గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

మాజీ మంత్రులతో,మాజీ ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



వనపర్తి,(ప్రజావినికిడి):

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు కాలం తెచ్చిన కరువు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం వల్ల వచ్చిన కృత్రిమ కరువు అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

గ్రామంలో సాగునీరు అందక వందలాది ఎకరాల్లో వరి పంటలు ఎండిపోయాయని అన్నారు.అంతకు ముందు అల్వాల గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు హరీశ్ రావు,సాగునీరు అందక కళ్లముందే ఎండిపోయిన వరి పైరును హరీశ్ రావుకు చూపిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రైతులు.చేతికొచ్చే దశలో పంట పూర్తిగా ఎండిపోయి పెట్టుబడి కూడా దక్కక అప్పుల పాలయ్యామని కన్నీరుమున్నీరైన అన్నదాతలు.రైతన్నల కష్టాలను అడిగి తెలుసుకుని,ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.హరీశ్ రావు వెంట మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి,చిట్టెం రామ్మోహన్ రెడ్డి,అంజయ్య యాదవ్,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బడుగు, బలహీన వర్గాల కోసం చేస్తున్న కృషి అభినందనీయం

ప్రేమ్‌సింగ్ రాథోడ్



అంబర్ పేట్, (ప్రజావినికిడి):

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం క్షత్రియ సమాజం చేస్తున్న కృషి అభినందనీయం మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో క్షత్రియ సభ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి సంఘం అధ్యక్షులు, పలువురు కలిసి జ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్షత్రియ సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహకారం అందించడం, విద్యతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ లను, ప్రతిభా పురస్కారాలను సంఘం నాయకులతో కలిసి ప్రేమ్ సింగ్ రాథోడ్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రేమ్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా తమ సంఘంలో వెనుకబడిన అందరికీ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలతో పాటు పలు విన్యాసాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బాలాజీ సింగ్ (తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్), శోభాసింగ్ (మహిళా విభాగం అధ్యక్షురాలు), ఠాగూర్ జైవీర్ సింగ్ (అధ్యక్షుడు), ఠాగూర్ అరుణ్ సింగ్(జనరల్ సెక్రెటరీ),ఠాగూర్ నరేందర్ సింగ్ (ట్రెజరర్), మహేందర్ ప్రతాప్ సింగ్, ఠాగూర్ హరినాథ్ సింగ్ (ఉపాధ్యక్షులు), మురళి మోహన్ సింగ్ (సెక్రెటరీ), సునీత సింగ్ సుధీర్ సింగ్ గణేష,ప్రతాప్ సింగ్,నర్సింగ్, బాన్సింగ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ గజానంద్ సింగ్, ఠాగూర్ రఘునందన్ సింగ్,కో ఆప్ మెంబర్స్ పుష్పరాజ సింగ్, మనోహర్ సింగ్, సిజే సంపత్ సింగ్,భరత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఏఐపీఎస్ఓ రంగారెడ్డి జిల్లా నూతన కమిటి ఎన్నిక..



100-ఏఐఫీఎస్, రంగారెడ్డి జిల్లా నూతన కమిటి సభ్యులు

రంగారెడ్డి,(ప్రజావినికిడి):అఖిల భారత శాంతి సంఘీబావ సంఘం (ఏఐపీఎస్ఓ) రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా తిప్పర్తి మహేష్, అధ్యక్షవర్గం ప్రశాంత్,జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శిగా పోలగాని రవికిషోర్,ప్రధాన కార్యదర్శులు శ్రీశైలంగౌడ్,పల్లె వెంకన్న,ఇరుగు శ్రీధర్,నగేశప్ప, కృష్ణ, కార్యదర్శులు చిత్రం సైదులు,జినుకుంట్ల లింగయ్య, క్రాంతికుమార్, గణేష్,అరుణ్, జంగయ్య, పవన్, ఉపాధ్యక్షులుగా ఎస్.చంద్రశేఖర్, బిక్షపతి గౌడ్, పరమేష్, జినుకుంట్ల అంజనేయులు, రమేష్,అరుణ్ అంబేద్కర్, భగవంత్అవు, బి.రమేష్, కార్యవర్గం సారిక, పి.శ్రీనివాస్, మణికుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా



తిప్పర్తి మహేష్

జిల్లా అధ్యక్షులు తిప్పర్తి మహేష్ మాట్లాడుతూ, ప్రపంచ శాంతి లక్ష్యంగా అఖిల భారత శాంతి సంఘీబావ సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలలో శాంతి సంఘం బలోపేతం చేస్తామని తెలిపారు.

కరాటే మాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో

మునగనూరు గుడి మల్కాపూర్ కరాట విద్యార్థుల విజయం

ఎలైట్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026లో సత్తా చాటిన ప్రీమియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

హైదరాబాద్.(ప్రజావినికిడి):
ప్రీమియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన మునగనూరు అలాగే గుడి మల్కాపూర్ శాఖల విద్యార్థులు ఎలైట్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026.సీజన్1 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలు 2026 నవంబర్ 1వ తేదీన కూకట్‌పల్లిలోని శతపధి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు.
ఈ పోటీలలో చిన్నారులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, పోరాట స్ఫూర్తిని ప్రదర్శించి వివిధ విభాగాల్లో పలు పతకాలను సాధించారు.
కియాన్ష్ ఛెత్రి-2 గోల్డ్ పతకాలు
చిలుంపురం విహాన్-1బ్రాంజ్ పతకం
సాన్వి వొమ్మిడిచెట్టి-1 సిల్వర్ పతకం
నమాల దేవాన్ష్ -1గోల్డ్ పతకం
వుదగండ్ల సిద్ధార్థ -1సిల్వర్ పతకం
గుడెల్లి వర్షిత్- 2 బ్రాంజ్ పతకాలు
గుడెల్లి ప్రణిత-1 సిల్వర్ పతకం



పనుగంటి పవిత్ర -1సిల్వర్ పతకం
ఆవుల మేఘన- 1సిల్వర్ అలాగే 1 బ్రాంజ్
ఆవుల హరిత- 1 బ్రాంజ్ పతకం
పల్లె జైస్వంత్-1 బ్రాంజ్ పతకం
మామిడి హర్షవర్ధన్-1 బ్రాంజ్ పతకం
ఎస్. భార్గవ్ సాయి-1 సిల్వర్ అదేవిదంగా 1బ్రాంజ్ పతకం
యుహాన్ రామ్-2 బ్రాంజ్ పతకాలు
జన్ను నిఖిలేష్ 1 బ్రాంజ్ పతకం
పెరుమాళ్ల అద్విక్-1 సిల్వర్ అలాగే 1బ్రాంజ్
దిల్లి అర్జున్ రెడ్డి 1బ్రాంజ్ పతకం
ఈ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో అకాడమీ కోచింగ్ బృందం గ్రాండ్ మాస్టర్ సుదర్శన్ ఝా,కోచ్ ఎం. దిలీప్‌రాజ్ మరియు లక్ష్మీకాంత్ కీలక పాత్ర పోషించారు.
పోటీలలో పాల్గొన్న విద్యార్థుల అంకితభావం, కృషి అలాగే పట్టుదలను కోచ్‌లు అభినందించారు. అలాగే విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
పతక విజేతలందరికీ, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రీమియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర,జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని మాస్టర్ సుదర్శన్ తెలిపారు

ఎస్సీ బాలుర వసతి గృహంలో 86 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

షాద్‌నగర్,(ప్రజావినికిడి):
విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని,వ్యక్తిగత పరిశుభ్రతను నిత్యజీవితంలో అలవర్చుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు సూచించారు.సోమవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహ వార్డెన్ ల విజ్ఞప్తి మేరకు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు.అనంతరం షాద్‌నగర్ బస్తీ దవాఖాన వైద్యుడు డాక్టర్ దామోదర్ ఆధ్వర్యంలో 86 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.ఈ సందర్భంగా జె.శ్రీనివాసులు మాట్లాడుతూ, ఒకే ప్రదేశంలో ఎక్కువ మంది విద్యార్థులు నివసించే వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలని,ప్రతిరోజూ స్నానం చేయడంతోపాటు శుభ్రమైన దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం,రాత్రి నిద్రించే ముందు దంతాలను శుభ్రం చేసుకోవాలని,సొంత టూత్ బ్రష్ మాత్రమే ఉపయోగించాలని,చేతి,కాలి గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవాలని చెప్పారు. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు మోచేతిని అడ్డుపెట్టుకోవాలని,వ్యక్తిగత వస్తువులైన టవల్, దువ్వెన,సబ్బు,టూత్ బ్రష్‌లను ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అలాగే శుభ్రమైన,



సురక్షితమైన నీటిని తాగాలని, కప్పిఉంచిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, కలుషితమైన ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగాఉంచుకోవడంతోపాటు ఉపయోగించిన తర్వాత నీటితోశుభ్రంచేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదని తెలిపారు. వార్డెన్లకు కూడా పలు సూచనలు చేశారు.వసతి గృహ పరిసరాలు,మరుగుదొడ్లు, స్నానపు గదులను ప్రతిరోజూ శుభ్రంచేయించాలని,విద్యార్థులకుసబ్బు,పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని కోరారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలమని,అందుకే ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్,వార్డెన్లు బి.నరసింహులు,కె. సాయిరాం, ఎస్.రామకృష్ణ, ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలు,అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కిరణ్,సుజాత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ భీమనపల్లి శేఖర్ గుండెపోటుతో మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెలమకన్నే గ్రామంలో శేఖర్ భౌతికయానికి నివాళులర్పించిన డియూడబ్ల్యూజే, ఐజేయు నేతలు



ఎల్బీనగర్,(ప్రజావినికిడి):ప్రజాశక్తి,సూర్య దినపత్రికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లో జర్నలిస్టుగా పనిచేసినటువంటి భీమనపల్లి శేఖర్ గుండెపోటుతో ఆదివారం రాత్రి ఆకస్మిక మృతి. శేఖర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జే. కిషన్(రాధా కిషన్),జిల్లా సంయుక్త కార్యదర్శి గొల్లంపల్లి ఆంజనేయులు, ట్రెజరర్ శశిపాల్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు బాణాల మధుసూదనాచారి,చాపల శ్రీనివాస్,నర్రి రమేష్,దేవయ్య తదితరులు శేఖర్ భౌతిక్యంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. భవిష్యత్తులో శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని ఐజేయు నేతలు భరోసా కల్పించారు.ం

ఆర్డీఒకు వినతిపత్రం అందజేసిన టీఆర్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మె సంతోష్

షాద్ నగర్,(ప్రజావినికిడి): నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు,ఫ్యూచర్ సిటీ పరిధి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరో జిల్లా స్థాయి ఆసుపత్రిని షాద్‌నగర్‌లో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మె సంతోష్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు షాద్ నగర్ ఆర్డీఒకు వినతిపత్రం అందజేశారు.
షాద్‌నగర్‌లో 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలు అందించేలా అత్యాధునిక సౌకర్యాలు, నిపుణులైన వైద్యులతో కూడిన 100 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మె సంతోష్ మాట్లాడుతూ,షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోనినిరుపేద,మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేటు వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో కొందరు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల భద్రత దృశ్య షాద్ నగర్ లో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలి.మరోవైపు షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుండటంతో వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని,వారి ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.జాతీయ రహదారి 44పై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని,క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించేందుకు స్థానికంగా పూర్తిస్థాయి వైద్యసదుపాయాలు లేక హైదరాబాద్‌కుతరలించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణ దూరం,ట్రాఫిక్ ఇబ్బందుల



కారణంగా చికిత్సలో జాప్యం జరిగే ప్రమాదం ఉందని, షాద్‌నగర్‌లోనే అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకితీసుకురావాలని కోరారు.పారిశ్రామికంగా విస్తరిస్తున్న ప్రాంతంలో ఒక పూటనే ఓపి సేవలు,ప్రస్తుతం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం మాత్రమే ఓపీ సేవలు అందుబాటులో ఉండటంతో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు,విధులకు వెళ్లే ప్రజలు వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజల సౌకర్యార్థం సాయంత్రం 5 గంటల తర్వాత కూడా ఓపీ సేవలు అందించేలా అదనపు వైద్య సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.
అదనంగా మరో జిల్లా ఆసుపత్రి షాద్ నగర్ లో నిర్మించాలి.రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌లో ఉండటంతో షాద్‌నగర్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు అక్కడికి వెళ్లేందుకు అధిక దూరం ప్రయాణించాల్సి వస్తోందని,ట్రాఫిక్ సమస్యలు కూడా ఎదురవుతున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ పరిధిలో ఏర్పాటు చేయనున్న మరో జిల్లా ఆసుపత్రిని షాద్‌నగర్‌కు కేటాయించాలని ఆర్డీఒ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.పేదలకు నాణ్యమైన వైద్యం,కార్మికులకు ఆరోగ్య భద్రత,ప్రమాద బాధితులకు సత్వర చికిత్స అందించడమే తమ విజ్ఞప్తి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌పీ షాద్‌నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుంటి శంకర్,ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆవ జగన్,షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రాములు,గుల్ల హరిప్రసాద్,భీమారం యాదగిరి,వడ్డే శంకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతలకుంటలో సులభ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,(ప్రజావినికిడి):చింతలకుంట ఎల్‌పీటీ మార్కెట్ సర్వీస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ ఏర్పాటు చేస్తున్న బస్ స్టాప్ వద్ద సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం రెండుసార్లు



తప్పనిసరిగా శుభ్రం చేయాచే విధంగా పలు చర్యలు తిసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరిసర ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా సర్వీస్ రోడ్డుపై ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో స్థానిక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిపించి,ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు,ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పక్కనే ఉన్న సింధూర్ ఎన్‌క్లేవ్ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి తమ కాలనీలోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా రహదారి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి,సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాధ మృతి ఘటనపై విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీ

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వివరాలు సేకరించిన విచారణ బృందం

షాద్‌నగర్(ప్రజావినికిడి):
షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం కోసం వచ్చి మృతి చెందిన రాధ, శిశువు ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ విచారణ చేపట్టింది.ఈ ఘటనపై రంగారెడ్డి జిల్లా డీసీహెచ్ఎస్ అనురాగిణి రెడ్డి ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని నియమించారు.ఇందులో భాగంగా సోమవారం కమిటీ సభ్యులు డాక్టర్ సీమా మధుకర్,డాక్టర్ షోయబ్, సంపత్‌లతో



కూడిన బృందం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది.రాధ మృతి ఘటనకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకుంది. ప్రసవ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు, వైద్య సేవల్లో నిర్లక్ష్యం జరిగిందన్న ఆరోపణలపై ఆరా తీసింది.విచారణ అనంతరం కమిటీ సమర్పించే నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

హైదరాబాద్‌లో బిజెపి ఘనంగా నిర్వహించిన "మహా పాదయాత్ర"

ముఖ్య అతిథిగా పాల్గొన్న:కేంద్ర హోంమంత్రి అమిత్ షా..

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన బిజెపి శ్రేణులు..తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



ఎల్బీనగర్,(ప్రజావినికిడి):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక విధానాలకు వ్యతిరేకంగా మరియు ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు హైదరాబాద్ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మహా పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేసి పాదయాత్రలో స్వయంగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ చారిత్రాత్మక విజయవంతమైన కార్యక్రమానికి బిజెపి పార్టీ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ ఆధ్వర్యంలో భారీగా జన సమీకరణ చేపట్టారు. బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తన డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు అంతం పలికేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ఈ మహా పాదయాత్ర జరిగిందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,విఠల్ రెడ్డి మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్ రావు, రాష్ట్ర చేనేత మోర్చా కో కన్వీనర్ రఘురాం నేత, రంగారెడ్డి అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, శంకరన్న,వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రావు,నరసింహారెడ్డి,ప్రభాకర్ యాదవ్, రవీందర్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు,ప్రేమ్,శ్రీధర్ రెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణ ప్రసాద్,పరమేష్, సందీప్,శ్రవణ్ మరియు తదితరులు ఉన్నారు.



రెవెన్యూ, అటవీ సరిహద్దు వివాదాలకు ఇక శాశ్వత పరిష్కారం

రెండు శాఖలతో సంయుక్త రీ సర్వేలు
భూ వివాద రహిత తెలంగాణ లక్ష్యం : మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నవంబర్ 2:(ప్రజావినికిడి):

రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు రీ సర్వేతో శాశ్వత పరిష్కారం చూపుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఉన్నత స్థాయి అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడారు. సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని, రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో సంయుక్త రీ సర్వేలు నిర్వహించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో పని చేస్తున్నామని, భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే తమ లక్ష్యమని తెలిపారు.

రెవెన్యూ, అటవీ విభాగాలు క్షేత్ర స్థాయిలో సర్వేలు చేపట్టాలని, ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సహాయంతో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీ భూములు ఉన్నాయని, కొన్ని దశాబ్దాలుగా రెవెన్యూ, అటవీ విభాగాల మధ్య సరిహద్దు వివాదాలు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. క్షేత్ర స్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలను సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులను నిర్ధారించాలని సూచించారు.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సంఘీభావం





షాద్ నగర్,(ప్రజావినికిడి): నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, జీవో నంబర్ 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 30వ రోజు రిలే నిరాహార దీక్షలో పోల్గొనిగుట్ట తండా ప్రజలు పాల్గొన్నారు.ఈ నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని తన సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలజీవించేహక్కులను,రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రజలఅభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు.రైతుల భూములు, ప్రజల నీరు, గాలి, భవిష్యత్తును కాపాడేందుకు జరుగుతున్న ఈ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ప్రజల ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని జీవో నంబర్ 641ను రద్దు చేయాలని,డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,రైతులు,జేఏసీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమనికి అధ్యక్షత వహించిన సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్, మాజీ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచ్ వడ్డె బాలయ్య,బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు మెండె కృష్ణయ్య,సర్పంచ్ రాత్లావత్ భాస్కర్ నాయక్,మాజీ సర్పంచ్ మూడవత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ రమేష్ నాయక్, మూడవత్ తారాసింగ్,పాల్త రాజు నాయక్,మూడవత్ హరిరామ నాయక్,కేతావత్ వినోద్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,శ్రీధర్ చారి, నరేందర్ రెడ్డి,నజీర్,బాబురాజ్ నాయక్,నగేష్ నాయక్,గూని మహేష్,మల్లేష్,మహేష్,ప్రతాప్ రెడ్డి,కృష్ణ రెడ్డి,రాజప్ప, జైపాల్,బి.శేఖర్,శ్రీనివాస్,నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేవునిబండ తండా గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

షాద్ నగర్,(ప్రజావినికిడి):

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం దేవునిబండ తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం సర్పంచ్ ఎం. శ్రీను నాయక్ అధ్యక్షతన,

ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అర్హత కలిగిన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని



పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు దేవునిబండ తండా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్‌లాల్, సర్పంచులు ఆర్. బాబు నాయక్,శివకుమార్,జంగయ్య, మాజీ సర్పంచులు కె.యాదయ్య,కె. బాలు,మాజీ



ఎంపీటీసీ శ్రీశైలం, పుల్లారెడ్డి,దేవగిరి నవీన్,వార్డు సభ్యులు పి.జాను,పి.మారు,డి. ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్ విరేష్,కె.దశరథ్, డి.సుమన్,లక్ష్మణ్, జగన్,గ్రామ నాయకులు భాస్కర్ నాయక్,శంకర్ నాయక్,మూడవత్ చందు తదితరులతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

ఏపీలోని 13 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసిన రీపోలింగ్

అమరావతి,నవంబర్ 2(ప్రజావినికిడి):

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్కంఠ రేపిన పట్టణ స్థానిక సంస్థల (ఖూదీ) ఎన్నికల ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. నవంబర్ 1న జరిగిన ప్రధాన పోలింగ్‌లో వివాదాలు తలెత్తిన 13 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పుడు ఓట్ల లెక్కింపుపై పూర్తి దృష్టి సారించింది. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది.

నవంబర్ 1న పోలింగ్ సందర్భంగా బూత్ కబ్జా, రిగ్గింగ్ వంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ 13 కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఆదేశించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం

అనంతపురం, తిరుపతి, వైఎస్సార్ కడప, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న 12 వార్డులలో ఈ రీపోలింగ్ జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ



ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించడంతో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, పల్నాడు జిల్లాలోని మాచర్ల వంటి కీలక ప్రాంతాల్లో రీపోలింగ్ జరగడం గమనార్హం.రీపోలింగ్ ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు ఫలితాలపై నిలిచింది. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 నగరపాలక సంస్థల కోసం 22, మిగిలిన మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కోసం 116 కలిపి మొత్తం 138 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 టేబుళ్లు సిద్ధం చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు సహాయకులతో పాటు భారీగా సిబ్బందిని నియమించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను లెక్కిస్తారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీటీవీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డులు ఉన్న ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు.రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న స్థానిక ఎన్నికలు కావడంతో ఈ పుర ఫలితాలు అధికార, విపక్షాలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. 92 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన ఈ ఎన్నికల్లో నవంబర్ 1న సుమారు 60.96% పోలింగ్ నమోదైంది. 13 మేయర్, 70 మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులతో పాటు, కార్పొరేషన్లలో 804 డివిజన్లు, మున్సిపాలిటీలలో 2,382 వార్డుల భవిష్యత్తు రేపటి కౌంటింగ్‌తో తేలనుంది. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

హైదరాబాద్ శివార్లలో బోర్లను టార్గెట్ చేసిన హైడ్రా

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో 7 బోర్లు, 6 వాటర్ సంపుల ధ్వంసం

అనుమతులు లేని భూగర్భ జలాల వాణిజ్య వినియోగంపై ఉక్కుపాదం

ట్యాంకర్ల వేగానికి చెక్ పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



హైదరాబాద్,నవంబర్ 02, (ప్రజావినికిడి):హైదరాబాద్, దాని శివారు ప్రాంతాల్లో అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తూ సాగిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేసి, నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భారీ ఆపరేషన్ చేపట్టింది.ఈ ఆపరేషన్‌లో భాగంగా తెల్లాపూర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 7 అక్రమ బోర్‌వెల్‌లను పైపులతో సహా తొలగించి, వాటిని పూర్తిగా పూడ్చివేసింది. అలాగే, నీటి నిల్వ కోసం నిర్మించిన 6 భారీ వాటర్ సంపులను కూడా అధికారులు ధ్వంసం చేశారు. నీటి రవాణాకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లను సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు.

భూగర్భ జలాలు అడుగంటిపోకుండా కాపాడటంతో పాటు, స్థానిక ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా చూసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా నీటి ట్యాంకర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా ఈ చర్యలకు ఉపక్రమించింది.

హైడ్రా తీసుకుంటున్న చర్యలతో తమకు ప్రాణభయం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల సమీపంలో జరుగుతున్న అక్రమ నీటి దందాను పూర్తిగా అరికట్టాలని వారు కోరుతున్నారు. అనుమతులు లేని బోర్లపై నిఘా కొనసాగిస్తామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

మురసు తుపాను ఎఫెక్ట్: ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు


మురసు తుపాను హెచ్చరికలతో ఏపీ అప్రమత్తం

పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటన

నెల్లూరునర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం

కృష్ణా, గుంటూరు సహా ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్

గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన



నవంబరు 2(ప్రజావినికిడి):

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను తీవ్రరూపం దాల్చడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. నవంబర్ 2వ తేదీన (సోమవారం) స్కూళ్లు, కాలేజీలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లాలో రేపు కూడా సెలవు ప్రకటించారు.

భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం, 'మురసు' తీవ్ర తుపానుగా బలపడి, నవంబర్ 2 అర్ధరాత్రి నుంచి 3వ తేదీ తెల్లవారుజాము మధ్య నెల్లూరునర్సాపురం మధ్య, ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని హెచ్చరించింది.

ఈ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవు వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో నవంబర్ 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. ఈ సెలవులను తదుపరి ప్రభుత్వ సెలవు రోజుల్లో భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది.

ప్రకటనల స్థానంలో పోర్న్ వీడియోలు..

పలు దేశాల్లో డిజిటల్ బోర్డ్‌లు హ్యాక్!

నవంబరు 2(ప్రజావినికిడి):

పలు దేశాల్లో హైవేల పక్కన ఏర్పాటు చేసిన డిజిటల్ హోర్డింగ్స్‌ను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. సాధారణ ప్రకటనలు ప్రసారం కావాల్సిన తెరలపై అశ్లీల వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అక్టోబర్ 29న ఈజిప్ట్, మలేసియాలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోగా, బ్రెజిల్‌లోనూ ఇలాంటి సైబర్ దాడి జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటనలతో డిజిటల్ ప్రకటనల వ్యవస్థల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఈజిప్టులోని గిజా ప్రాంతంలో, కైరోకు సమీపంలోని రద్దీగా ఉండే '26 జులై యాక్సిస్' కారిడార్ హైవే పక్కన ఉన్న భారీ డిజిటల్ హోర్డింగ్‌పై అశ్లీల దృశ్యాలు ప్రసారమయ్యాయి. వాహనదారులు వాటిని తమ ఫోన్లలో చిత్రీకరించడంతో వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వ్యాపించాయి. ఈ హోర్డింగ్‌ను నిర్వహించే 'అల్ అరేబియా యునైటెడ్ అడ్వర్టైజింగ్ కంపెనీ' ప్రసారాన్ని నిలిపివేసి, అధికారులతో కలిసి దర్యాప్తు చేపట్టింది.



మలేసియాలోని జోహోర్ రాష్ట్రం క్లువాంగ్ పట్టణంలోనూ పలు ఎల్ఈడీ తెరలపై అభ్యంతరకర దృశ్యాలు కనిపించాయి. దీంతో పట్టణ మున్సిపల్ కౌన్సిల్ ఆ తెరల ప్రసారాలను నిలిపివేసింది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బ్రెజిల్‌లోని పియావీ రాష్ట్రం కాంపో మాయోర్ ప్రాంతంలోనూ ఓ డిజిటల్ ప్యానెల్‌పై అశ్లీల దృశ్యాలు ప్రసారమైనట్లు సమాచారం. సంబంధిత సంస్థ సైబర్ దాడిని ధ్రువీకరించి, పరికరాన్ని నిలిపివేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 'లీకర్స్'గా చెప్పుకుంటున్న హ్యాకింగ్ బృందం ఈ దాడులకు తామే బాధ్యులమని ప్రకటించింది. డిజిటల్ తెరలకు ప్రకటనల కంటెంట్‌ను పంపించే సాఫ్ట్‌వేర్‌లోని భద్రతా లోపాలను ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఇంటర్నెట్‌లో బలహీనంగా రక్షణ కలిగిన వ్యవస్థలను గుర్తించేందుకు తమకు సుమారు రెండు గంటలే పట్టిందని ఆ బృందం పేర్కొంది. ఇరాక్, చైనాలోనూ ఇలాంటి దాడులు చేశామని బృందం చెప్పినప్పటికీ, ఆ దేశాల్లో ఘటనలు జరిగినట్లు అధికారిక సమాచారం లేదు. ఈజిప్టు అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, పలు దేశాల్లో ప్రకటనల కంటెంట్‌ను పంపిణీ చేసే ఓ అంతర్జాతీయ సంస్థ వెబ్‌సైట్‌పై సైబర్ దాడి జరగడంతో అనధికారిక వీడియోలు ఒకేసారి పలు తెరలపై ప్రసారమయ్యాయి. అయితే ఆ సంస్థ పేరును అధికారులు వెల్లడించలేదు. డిజిటల్ హోర్డింగ్స్‌ను దూరం నుంచి నియంత్రించే వ్యవస్థలకు బలమైన పాస్‌వర్డ్‌లు, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు, అదనపు భద్రతా చర్యలు అవసరమని ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు..

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

నవంబరు 2(ప్రజావినికిడి):

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.

గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష



ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు.

మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

ఇండియా కూటమి ర్యాలీ వల్ల రూ. 11 వేల కోట్ల నష్టం..

ఎవరు చెల్లిస్తారన్న వ్యాపార సంఘాలు

నవంబరు 2(ప్రజావినికిడి):

రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిన్న 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీ కారణంగా తమకు రూ.11,000 కోట్ల మేర భారీ వ్యాపార నష్టం వాటిల్లిందని ఢిల్లీ వ్యాపార సంఘాలు ఆరోపించాయి. పండుగల సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసింది. సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ... నిన్న జరిగిన ర్యాలీ వల్ల ఢిల్లీకి ప్రత్యక్షంగా రూ.11,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఇందులో రిటైల్, హోల్‌సేల్



వ్యాపారం ద్వారా రూ.8,800 కోట్లు, రవాణా, లాజిస్టిక్స్ రంగంలో రూ.1,500 కోట్లు, హాస్పిటాలిటీ, పర్యాటక రంగంలో రూ.500 కోట్ల నష్టం జరిగిందని వివరించారు. రామ్‌లీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలోని చాందినీ చౌక్, కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్, సదర్ బజార్ వంటి ప్రధాన మార్కెట్లలోని సుమారు 2.5 లక్షల దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయని సీటీఐ పేర్కొంది. దీనివల్ల దాదాపు 20 లక్షల మంది రోజువారీ కార్మికులు, వీధి వ్యాపారులు ఉపాధి కోల్పోయారని, వారికి రూ.200 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపింది. మరోవైపు, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీజేపీ ప్రభుత్వమే బలవంతంగా దుకాణాలను మూయించిందని ఆయన ఆరోపించారు. ర్యాలీకి వచ్చిన వారు స్థానిక వ్యాపారులకు మద్దతుగా షాపింగ్ చేయాలని తాము కోరామని, కానీ బీజేపీ ప్రభుత్వం అన్ని దుకాణాలను మూయించేసిందని ఒక వీడియోలో విమర్శించారు.

పీఎఫ్ సేవలు ఇక మీ వాట్సాప్‌లోనే



నవంబరు 2(ప్రజావినికిడి):

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) చందాదారులకు శుభవార్త. ఇకపై వాట్సాప్ ద్వారానే పీఎఫ్ ఖాతాలో ఎంత డబ్బు ఉందో తెలుసుకోవచ్చు. ఖాతాలో ఇటీవల జరిగిన ఐదు లావాదేవీల వివరాలను చూడటంతో పాటు పీఎఫ్ పాస్‌బుక్ సమాచారాన్ని కూడా పొందవచ్చు. ఈ కొత్త సదుపాయాన్ని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ సేవలతో సాధారణ ఖాతా వివరాల కోసం ఈపీఎఫ్ కార్యాలయాలను సంప్రదించాల్సిన అవసరం తగ్గనుంది. ఈ సేవలను వినియోగించుకునేందుకు చందాదారులు ఈపీఎఫ్‌వో అధికారిక వాట్సాప్ సేవను మాత్రమే ఉపయోగించాలి. అందుబాటులో ఉన్న సేవల్లో పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవడం, చివరి ఐదు లావాదేవీలను పరిశీలించడం, పాస్‌బుక్ వివరాలను పొందడం ఉన్నాయి. 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎంవీబీఆర్‌వై)కు సంబంధించిన అవసరాలను పూర్తి చేసేందుకు వ్యక్తిగత మార్గదర్శకత్వం, సహాయం కూడా ఈ సేవ ద్వారా అందించనున్నారు.

వాట్సాప్ సేవతో పాటు మరో కీలక నిర్ణయాన్ని ఈపీఎఫ్‌వో ప్రకటించింది. ఆధార్ ధ్రువీకరణ పూర్తయిన, నిలిచిపోయిన పీఎఫ్ ఖాతాల్లో రూ.1,000 లేదా అంతకంటే తక్కువ మొత్తం ఉన్న అర్హులైన చందాదారులకు డబ్బు తిరిగి చెల్లించే ప్రక్రియను ఆటోమేటిక్‌గా ప్రారంభించనున్నారు. ఇందుకోసం చందాదారులు ప్రత్యేకంగా క్లెయిమ్ దాఖలు చేయాల్సిన అవసరం ఉండదు. అయితే గుర్తింపు, బ్యాంకు ఖాతా వివరాల ధ్రువీకరణ పూర్తయ్యాకే ఈ ప్రక్రియ చేపడతారు. ఈ సదుపాయం ద్వారా సుమారు లక్ష ఖాతాలకు చెందిన రూ.5 కోట్ల వరకు ప్రయోజనం చేకూరుతుందని అంచనా.

పులివెందుల పులి అన్నారు..

ఓటేయకుండా వెళ్లారు: జగన్‌పై అచ్చెన్న విమర్శలు

నవంబరు 2(ప్రజావినికిడి):



పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

పోలీసు శాఖకు వన్నె తెచ్చిన వ్యక్తి

బాలసుబ్రహ్మణ్యం సమర్థుడైన అధికారి : సీఎం చంద్రబాబు నివాళి



నవంబరు 2(ప్రజావినికిడి):

విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. బాలసుబ్రహ్మణ్యం అత్యంత సమర్థుడైన, ప్రజాహితం కోరిన అధికారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన రెండు నెలలకే ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలసుబ్రహ్మణ్యం మూడు దశాబ్దాల పాటు పోలీసు శాఖలో అందించిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆర్టీసీ ఎండీగా సంస్థను సమర్థంగా నడిపించారు. టెక్నాలజీపై ఆయనకు ఉన్న ఆసక్తితో 'ఈ-ప్రగతి' వంటి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ప్రతి విభాగంలోనూ తనదైన ముద్ర వేసి సంస్కరణలు అమలు చేశారు" అని చంద్రబాబు ప్రశంసించారు. క్యాన్సర్‌తో పెద్ద యుద్ధమే చేస్తూ, చికిత్స పొందుతూ కూడా విధులను నిర్వర్తించారని సీఎం గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర విభజన సమయంలో బాలసుబ్రహ్మణ్యం చాలా బాధపడ్డారని తెలిపారు. పోలీసు శాఖకు వన్నె తెచ్చిన గొప్ప అధికారిని కోల్పోయామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

రంజీ ట్రోఫీలో హర్ష్ దూబే సంచలనం!



● ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు.. 59 ఏళ్ల రికార్డు బద్దలు ● 53 పరుగులకే 9 వికెట్లు పడగొట్టి విదర్భ తరఫున సరికొత్త చరిత్ర

నాగ్‌పూర్: రంజీ ట్రోఫీలో భారత యువ స్పిన్నర్, విదర్భ బౌలర్ హర్ష్ దూబే అద్భుత ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు. మధ్యప్రదేశ్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 వికెట్లు పడగొట్టి 59 ఏళ్ల నాటి రికార్డును తిరగరాశాడు. తన పదునైన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేసి మధ్యప్రదేశ్ జట్టును కేవలం 209 పరుగులకే ఆలౌట్ చేశాడు.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న మధ్యప్రదేశ్ జట్టుకు హర్ష్ దూబే తన బౌలింగ్‌తో చుక్కలు చూపించాడు. వరుసగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధించకుండా అడ్డుకున్నాడు. మొత్తం 23.1 ఓవర్లు బౌలింగ్ చేసిన దూబే 53 పరుగులు మాత్రమే ఇచ్చి 9 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ధాటికి మధ్యప్రదేశ్ బ్యాటింగ్ విభాగం పూర్తిగా కుప్పకూలింది. జట్టులోని కీలక బ్యాటర్లను పెవిలియన్‌కు పంపుతూ విదర్భకు ఆధిపత్యం తీసుకొచ్చాడు.ఈ అద్భుత ప్రదర్శనతో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో విదర్భ తరఫున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా హర్ష్ దూబే చరిత్ర సృష్టించాడు. అంతేకాకుండా విదర్భ తరఫున అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు అరుణ్ ఓగిరాల్ పేరిట ఉండేది. 1967లో మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అరుణ్ ఓగిరాల్ 39 పరుగులు ఇచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. దాదాపు 59 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఈ రికార్డును ఇప్పుడు హర్ష్ దూబే అధిగమించడం విశేషం.**విదర్భపై బ్యాటింగ్ ఒత్తిడి**మధ్యప్రదేశ్‌ను 209 పరుగులకే కట్టడి చేసినప్పటికీ విదర్భ జట్టుకు బ్యాటింగ్‌లో ఆశించిన ఆరంభం లభించలేదు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ 4 వికెట్లు కోల్పోయి 56 పరుగులు మాత్రమే చేసింది. దీంతో మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 153 పరుగుల వెనుకంజలో నిలిచింది. ఒకవైపు హర్ష్ దూబే బౌలింగ్‌లో చరిత్ర సృష్టించగా, మరోవైపు విదర్భ బ్యాటర్లు జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లేందుకు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.**రికార్డుల వేటలో యువ స్పిన్నర్** చిన్న వయసులోనే తన ప్రతిభను నిరూపించుకుంటున్న హర్ష్ దూబే ఈ ప్రదర్శనతో మరోసారి తన బౌలింగ్ సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను వరుసగా పెవిలియన్‌కు పంపుతూ జట్టుకు కీలక విజయావకాశాలను సృష్టించాడు. ముఖ్యంగా 59 ఏళ్ల రికార్డును అధిగమించడం అతడి కెరీర్‌లో ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోనుంది. రంజీ ట్రోఫీ వంటి ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీలో ఇలాంటి ప్రదర్శన చేయడం ద్వారా భవిష్యత్తులో భారత జట్టుకు మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకునే సత్తా తనలో ఉందని చాటుకున్నాడు.

టీమిండియాలో కొత్త ఇంపాక్ట్ స్టార్‌గా నమన ధీర్!

న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన.. ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ పతకం కైవసం

ఐదు మ్యాచ్‌ల్లో 138 పరుగులు.. 200 స్ట్రైక్‌రేట్‌తో అదరగొట్టిన యువ ఆల్‌రౌండర్



న్యూజిలాండ్: భారత యువ క్రికెటర్ నమన ధీర్ న్యూజిలాండ్ పర్యటనలో తనదైన ముద్ర వేశాడు. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించి టీమిండియా యాజమాన్యం నుంచి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి నిలకడైన ప్రదర్శనకు గుర్తింపుగా భారత జట్టు మేనేజ్‌మెంట్ 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' పతకాన్ని అందించింది. విదేశీ గడ్డపై తొలిసారి పర్యటించిన నమన ధీర్‌కు ఈ గుర్తింపు లభించడం విశేషం. బీసీసీఐ విడుదల చేసిన డ్రెస్సింగ్ రూమ్ వీడియోలో జట్టు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లీ రాక్స్ అతడికి పతకాన్ని అందించారు. ఈ సందర్భంగా సహచర ఆటగాళ్లు నమనను అభినందిస్తూ సందడి చేశారు.**ఐదు ఇన్నింగ్స్‌ల్లో 138 పరుగులు**న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో నమన ధీర్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 138 పరుగులు సాధించాడు. అతడి బ్యాటింగ్ స్ట్రైక్‌రేట్ ఏకంగా 200గా ఉండటం విశేషం. సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో అభిషేక్ శర్మ తర్వాత నమన రెండో స్థానంలో నిలిచాడు. మొత్తంగా సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ముఖ్యంగా ఆరో, ఏడో, ఎనిమిదో స్థానాల్లో బ్యాటింగ్‌కు దిగినప్పటికీ తక్కువ బంతుల్లోనే వేగంగా పరుగులు సాధించి జట్టుకు అండగా నిలిచాడు. **తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటిన యువ ఆటగాడు**సిరీస్ తొలి టీ20లో భారత్ భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నమన ధీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 15 బంతుల్లోనే అజేయంగా 42 పరుగులు సాధించి జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడు. అనంతరం రెండో మ్యాచ్‌లో 17 బంతుల్లో 31 పరుగులు చేసి మరోసారి తన బ్యాటింగ్ సామర్థ్యాన్ని నిరూపించాడు. నాలుగో మ్యాచ్‌లో 13 బంతుల్లో 28 పరుగులు, ఐదో మ్యాచ్‌లో 23 బంతుల్లో 33 పరుగులు సాధించాడు. ప్రతి మ్యాచ్‌లోనూ జట్టు అవసరాలకు అనుగుణంగా ఆడుతూ ఫినిషర్‌గా తన ప్రత్యేకతను చాటుకున్నాడు.**లోయర్ ఆర్డర్‌లోనూ దూకుడైన బ్యాటింగ్** సాధారణంగా ఆరో స్థానం తర్వాత బ్యాటింగ్‌కు వచ్చే ఆటగాళ్లకు ఎక్కువ బంతులు ఎదుర్కొనే అవకాశం ఉండదు. అయినప్పటికీ నమన ధీర్ తనకు లభించిన అవకాశాలను సమర్థంగా ఉపయోగించుకున్నాడు. ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లోనూ దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. ముఖ్యంగా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం అతడికి అదనపు బలంగా మారింది. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యత తీసుకుని ఆడటం అతడి ప్రదర్శనలో ప్రత్యేకంగా నిలిచింది.**బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ ప్రతిభ**నమన ధీర్ కేవలం బ్యాటింగ్‌కే పరిమితం కాకుండా అవసరమైనప్పుడు స్పిన్ బౌలింగ్ కూడా చేయగల ఆల్‌రౌండర్. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన ఈ సిరీస్‌లో అతడికి బౌలింగ్ చేసే అవకాశాలు చాలా తక్కువగా లభించాయి. మొత్తం రెండు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అయినప్పటికీ బ్యాటింగ్‌లో చూపిన ప్రతిభతో జట్టు యాజమాన్యం దృష్టిని ఆకర్షించాడు. భారత జట్టులో ఫినిషర్ పాత్రకు తాను సరైన ఎంపికగా ఉండగలనని నిరూపించాడు. **3-2తో భారత్‌కు సిరీస్ విజయం**న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 3-2తో కైవసం చేసుకుంది. తొలి మూడు మ్యాచ్‌ల్లో వరుస విజయాలు సాధించి సిరీస్‌పై పట్టు సాధించిన టీమిండియా, చివరి రెండు మ్యాచ్‌ల్లో పరాజయాలు ఎదుర్కొంది. అయినప్పటికీ సిరీస్ విజయం భారత్‌కే దక్కింది. చివరి మ్యాచ్ అనంతరం జరిగిన ట్రోఫీ ప్రదాన కార్యక్రమంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ట్రోఫీని అందుకున్న తర్వాత నమన ధీర్‌కు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జట్టు విజయానికి అతడు అందించిన సహకారాన్ని సహచరులు గుర్తించినట్లుగా ఈ సంఘటన కనిపించింది.

సంజునే నా ఫస్ట్ ఛాయిస్..

అభిమానికి అశ్విన్ అదిరిపోయే కౌంటర్!

న్యూజిలాండ్ సిరీస్‌లో సామ్సన్ వైఫల్యంపై విమర్శలు.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన మాజీ స్పిన్నర్ సమాధానం



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో అతడిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సంజుకు మద్దతుగా నిలిచిన మాజీ భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను ఓ అభిమాని ప్రశ్నించగా, అశ్విన్ తనదైన శైలిలో చమత్కారంగా బదులిచ్చాడు. 'హలో అశ్విన్.. మీ ఫస్ట్ ఛాయిస్ సంజు సిరీస్ మొత్తం విఫలమయ్యాడు' అంటూ ఓ అభిమాని సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. దీనికి స్పందించిన అశ్విన్.. 'సంజు నా ఫస్ట్ ఛాయిస్.. కానీ అతడే మీకు ఫుల్‌టైమ్ వ్యసనం' అనే అర్థం వచ్చేలా సమాధానమిచ్చాడు. దీంతో అశ్విన్ స్పందన నెట్టింట వైరల్‌గా మారింది.న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో సంజు 10 బంతులు ఎదుర్కొని కేవలం నాలుగు పరుగులకే ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో 67 పరుగులతో ఆకట్టుకున్న అతడు, ఆ తర్వాత వరుసగా 14, 18, 4, 4 పరుగులకే పరిమితమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 107 పరుగులు సాధించాడు. మరోవైపు యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి మరిన్ని అవకాశాలు ఇవ్వాలనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సామ్సన్ ఫామ్, జట్టులో అతడి స్థానంపై చర్చ జరుగుతున్న వేళ అశ్విన్ ఇచ్చిన సమాధానం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 32తో కైవసం చేసుకుంది.

హైదరాబాద్ జిల్లా స్విమ్మింగ్ సంఘానికి నూతన కార్యవర్గం

● అధ్యక్షుడిగా ఏ. శ్రీనివాస్.. కార్యదర్శిగా ఎస్. గిరిధర్ రావు ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా స్విమ్మింగ్ సంఘం (హెచ్‌డీఎస్‌ఏ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. 20262030 కాలానికి ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏ. శ్రీనివాస్, కార్యదర్శిగా ఎస్. గిరిధర్ రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ముఖ్తార్ అహ్మద్, సంయుక్త కార్యదర్శిగా ఎన్. ప్రశాంత్, కోశాధికారిగా ఎం. రాజేందర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టి హైదరాబాద్ జిల్లాలో స్విమ్మింగ్ క్రీడ అభివృద్ధికి కృషి చేయనుంది. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం, శిక్షణా కార్యక్రమాలు, పోటీల నిర్వహణ ద్వారా ఈత క్రీడను మరింత విస్తరించేందుకు కార్యవర్గం కృషి చేయనుంది.

రోహిత్ కంటే కోహ్లీకే సెంచరీ అవకాశాలు ఎక్కువ!

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో విరాట్‌దే పైచేయి..

అభిప్రాయపడిన మాజీ క్రికెటర్ చటేశ్వర్ పుజారా



న్యూఢిల్లీ: భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్‌న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు ముందు టీమిండియా మాజీ క్రికెటర్ చటేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ కంటే విరాట్ కోహ్లీ సెంచరీలు సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డాడు. ఇద్దరు స్టార్ బ్యాటర్లు తమదైన శైలిలో అద్భుతంగా ఆడగల సామర్థ్యం కలిగినవారేనని, అయితే బ్యాటింగ్ స్థానాలు, వారి పాత్రలను పరిశీలిస్తే కోహ్లీకి కొంత ఎక్కువ అవకాశం ఉంటుందని వివరించాడు. నవంబర్ 4 నుంచి ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల ప్రదర్శనపై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. **కోహ్లీకి నంబర్ 3 స్థానం అనుకూలం** పుజారా అభిప్రాయం ప్రకారం విరాట్ కోహ్లీ సాధారణంగా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. ఈ స్థానంలో ఆడటం వల్ల క్రీజులో ఎక్కువ సమయం గడిపి ఇన్నింగ్స్‌ను నిర్మించుకునే అవకాశం ఉంటుంది. ఆరంభంలో వికెట్లు పడిపోయినా జట్టును ఆదుకుంటూ భాగస్వామ్యాలు నిర్మించడంలో కోహ్లీకి మంచి అనుభవం ఉంది. పరిస్థితులకు అనుగుణంగా తన బ్యాటింగ్ వేగాన్ని మార్చుకుంటూ ఇన్నింగ్స్‌ను చివరి వరకు కొనసాగించగలడు. అందుకే వన్డే క్రికెట్‌లో సెంచరీ సాధించేందుకు మూడో స్థానం అనుకూలంగా ఉంటుందని పుజారా పేర్కొన్నాడు.**ఛ**మరోవైపు రోహిత్ శర్మ సాధారణంగా ఓపెనర్‌గా బరిలోకి దిగుతూ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడటానికి ప్రాధాన్యత ఇస్తాడు. తొలి పది ఓవర్లలోనే బౌలర్లపై ఒత్తిడి పెంచి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని అందించడం అతడి ప్రధాన బాధ్యత. అయితే న్యూజిలాండ్ పిచ్‌లపై పరిస్థితులకు అనుగుణంగా రోహిత్ తన ఆటతీరులో మార్పులు చేసుకోవాల్సి రావచ్చని పుజారా అభిప్రాయపడ్డాడు. అక్కడి పరిస్థితుల్లో ఓపెనర్ల పాత్ర కొంత భిన్నంగా ఉండే అవకాశం ఉందని, రోహిత్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలిస్తే సెంచరీ సాధించగలడని వివరించాడు. అయినప్పటికీ కోహ్లీకి అవకాశాలు కొంత ఎక్కువగా ఉన్నాయని తెలిపాడు. ఇటీవలి వన్డే ప్రదర్శనలను పరిశీలిస్తే కోహ్లీ, రోహిత్ ఇద్దరూ మంచి ఫామ్‌లో కొనసాగుతున్నారు. 2025 జనవరి నుంచి వన్డేల్లో కోహ్లీ ఐదు సెంచరీలు సాధించగా, రోహిత్ నాలుగు శతకాలు నమోదు చేశాడు. కోహ్లీ తన నిలకడైన బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలుస్తుండగా, రోహిత్ దూకుడైన ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలోకి నెడుతున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన ఇటీవల సిరీస్‌లోనూ ఇద్దరూ తమ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కీలక సమయాల్లో పరుగులు సాధించగల సామర్థ్యం ఈ ఇద్దరు ఆటగాళ్ల ప్రత్యేకతగా నిలుస్తోంది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



48 ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్టు ఆమె తెలిపారు. తన 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంచు లక్ష్మి... చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'టీచ్ ఫర్ చేంజ్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన లక్ష్మి... గ్రామీణ విద్యార్థుల కోసం అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.

దత్తత తీసుకున్న పాఠశాలల్లో స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

రూ.800 కోట్ల క్లబ్‌లోకి 'జైలర్ 2'..

కోలీవుడ్‌లో రజనీకాంత్ సరికొత్త రికార్డ్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 18 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్ల వసూళ్ల మార్క్‌ను దాటిన తొలి తమిళ చిత్రంగా ఈ సినిమా రికార్డు నెలకొల్పింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అక్టోబర్ 15న విడుదలైన ఈ యాక్షన్ కామెడీ సీక్వెల్, వసూళ్లలో తన జోరును కొనసాగిస్తోంది.

ప్రముఖ ట్రేడ్ ట్రాకర్ 'సాక్‌నిల్క్' వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 18వ రోజు నాటికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 808 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో దేశీయంగా రూ. 456 కోట్ల నెట్ (సుమారు రూ. 534 కోట్ల గ్రాస్) రాబట్టగా, విదేశాల్లో రూ. 273-274 కోట్ల వరకు వసూళ్లు సాధించింది. 18వ రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 11.2 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం.ఈ భారీ వసూళ్లతో 'జైలర్ 2' తమిళ చిత్ర పరిశ్రమలో మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. రజనీకాంత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన '2.0' చిత్రం లైఫ్‌టైమ్ కలెక్షన్లను కూడా ఇది అధిగమించింది. అంతేకాకుండా 'పీకే', 'ఛావా' వంటి చిత్రాల మొత్తం వసూళ్లను కూడా దాటి 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ వారం చివర్లో 'రామాయణ' వంటి భారీ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో 'జైలర్ 2' వసూళ్ల వేగం కొంత తగ్గే అవకాశం ఉంది.


షారుఖ్ పుట్టినరోజున ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్..

'కింగ్' సాంగ్ విడుదల



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తన 61వ పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులకు అదిరిపోయే కానుకను అందించాడు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ స్పై యాక్షన్ చిత్రం 'కింగ్' నుంచి తొలి పాటను విడుదల చేశారు. 'తు మిల్ జాయే' పేరుతో వచ్చిన ఈ గీతాన్ని ఆదివారం రాత్రి విడుదల చేయగా, ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది.ఈ పాటలో షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా పండింది. బీచ్, కేఫ్ వంటి రమణీయ లొకేషన్లలో వీరిద్దరిపై చిత్రీకరించిన సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సచిన్-జిగర్ సంగీతం సమకూర్చిన ఈ గీతాన్ని అరిజిత్ సింగ్, మధుబంతి బాగ్చి ఆలపించారు. ప్రముఖ అంతర్జాతీయ సింగర్ ఎడ్ షీరన్ ఆలపించిన ఇంగ్లిష్ ర్యాప్ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దీనికి కుమార్ హిందీ సాహిత్యం అందించగా, ఎడ్ షీరన్ ర్యాప్ రాశారు. ఈ వీడియోలో షారుఖ్ తన షర్ట్‌లెస్ లుక్‌తో పాటు కొన్ని పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్సులతో అలరించాడు.సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్‌తో పాటు ఆయన కుమార్తె సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కింగ్' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రేమలో దారుణంగా మోసపోయా : రెజీనా కసాండ్రా



ఇతరుల ప్రేమ కన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం ముఖ్యమన్న నటి విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు.

ఈ కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సలహా ఇచ్చారు.

'నగీనా'గా మారిన జాన్వీ..

తల్లి శ్రీదేవికి ఐకానిక్ నివాళి!



యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని మరోసారి గుర్తుచేసుకున్నారు. హాలోవీన్ సెలబ్రేషన్ ను పురస్కరించుకుని, శ్రీదేవి కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిన 'నగీనా' (1986) సినిమాలోని ఆమె ఐకానిక్ లుక్‌ను రీక్రియేట్ చేశారు. అచ్చం తన తల్లిని పోలినట్టుగా సిద్ధమై, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, హాలోవీన్ కోసం జాన్వీ కపూర్ 'నాగిన' చిత్రంలోని శ్రీదేవి పాత్రను ఎంచుకున్నారు. గులాబీ రంగు కాస్ట్యూమ్, దానికి సరిపోయే ఆభరణాలు, ప్రత్యేకమైన మేకప్, హెయిర్‌స్టైల్‌తో అప్పటి శ్రీదేవిని గుర్తుకుతెచ్చారు. కేవలం గెటప్‌తోనే సరిపెట్టకుండా, 'నగీనా' సినిమా పోస్టర్‌ను, కొన్ని నాటకీయ దృశ్యాలను కూడా రీక్రియేట్ చేసి అభిమానులను ఆకట్టుకున్నారు.ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ జాన్వీ ఓ భావోద్వేగ క్యాప్షన్ జోడించారు. "అందరికీ హ్యాపీ హాలోవీన్. సినీ చరిత్రలోని అత్యంత ఐకానిక్ క్షణాలలో ఒకదాన్ని రీక్రియేట్ చేయాల్సి వచ్చింది. హాలోవీన్ అంటే మనకు ఇష్టమైన పాత్రలు, పాప్ కల్చర్ మూమెంట్స్‌గా మారడం. కొన్నిసార్లు అవి భయపెట్టొచ్చు, కొన్నిసార్లు ఫన్నీగా ఉండొచ్చు, మరికొన్నిసార్లు అది ఒక నివాళి. అమ్మ (శ్రీదేవి), రిషి అంకుల్, అమ్రిష్ సర్‌ల కంటే ఐకానిక్ ఎవరుంటారు!!" అని ఆమె పేర్కొన్నారు.జాన్వీ పోస్ట్‌పై బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నటి కరీనా కపూర్ "టూ టూ గుడ్" అని కామెంట్ చేయగా, ఆమె సోదరి కరిష్మా కపూర్ హార్ట్ ఎమోజీలతో తన ప్రేమను వ్యక్తం చేశారు. భారతీయ సినిమా తొలి మహిళా సూపర్‌స్టార్‌గా కీర్తి పొందిన శ్రీదేవి, 'సద్మా', 'మిస్టర్ ఇండియా', 'చాందిని', 'లమ్హే' వంటి ఎన్నో మరపురాని చిత్రాలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆమె నటించిన 'నగీనా' చిత్రం అప్పట్లో ఓ సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే పాత్రలో జాన్వీ కనిపించడంతో అభిమానులు శ్రీదేవిని గుర్తుచేసుకుంటున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613